క్లుప్తంగా

దివ్యాంగులకు ఫిజియోథెరపి



ధర్పల్లి: పిల్లలకు ప్రతి రోజూ ఇంటి వద్ద వ్యాయామాలు చేయిస్తే ఫలితం ఉంటుందని ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం ధర్పల్లి భవిత కేంద్రంలో తెలంగాణ సమగ్ర శిక్షణ ఆధ్వర్యంలో దివ్యాంగ చిన్నారులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళి తదితరులు ఉన్నారు.

హైమాస్ట్ లైట్ల ప్రారంభం



సిరికొండ: హుస్సేన్‌నగర్ గ్రామంలో హైమాస్ట్ లైట్లను జెడ్పీటీసీ సభ్యుడు మాన్‌సింగ్ సోమవారం ప్రారంభించారు. ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ నియోజక వర్గ అభివృద్ధి నిధులతో ఈ లైట్లను ఏర్పాటు చేయించారని మాన్ సింగ్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గోవర్ధన్, ఉపసర్పంచ్ దేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, చిన్నారెడ్డి, గంగారెడ్డి పాల్గొన్నారు.

వందశాతం పన్నులు చెల్లించాలి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): ప్రజలు వంద శాతం పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని మంచిప్ప సర్పంచ్ ఇందూరి సిద్దార్థ కోరారు. సోమవారం మంచిప్పలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ఆదాయ వ్యయాలు, అభివృద్ధి పనులు, తదితర నివేదికను చదివి వినిపించారు. అనంతరం సర్పంచ్ సిద్దార్థ మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ పారేయవద్దని సూచించారు. ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆర్థిక సంఘం నిధులు వచ్చిన వెంటనే జీతాలు చెల్లిస్తామని తెలిపారు. పాత డిజైన్ ప్రకారమే మంచిప్ప ప్రాజెక్ట్ పనులు చేపట్టాలని తీర్మానం చేశారు.

చక్రంగుడిలో తిరుప్పావై ప్రవచనాలు



నిజామాబాద్ సిటీ: తిరుమల తిరుపతి దేవస్థానం ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బ్రహ్మపురి శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం చక్రంగుడిలో శ్రీ గోదాదేవి అనుగ్రహించిన తిరుప్పావై పాశురాల అర్థం వివరణ ప్రవచనాలు జరిగాయి. భగవంతుడి అవతారాలు లోక కల్యాణం కోసమేనని పండితులు అన్నారు. భక్తులు కరోనా నిబంధనలు పాటిస్తూ ప్రవచనాలు విన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

ఉచిత వైద్యశిబిరం



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలకేంద్రంలో డాక్టర్ కేర్ హోమియోపతి ఆస్పత్రి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు రజినీకాంత్ రోగులను పరీక్షించారు. కీళ్లనొప్పులు, పైల్స్, ఫిస్టులా, చర్మ సమస్యలు, శ్వాసకోశ, పీసీవోడీ, థైరాయిడ్, మైగ్రేన్, తలనొప్పి, తదితర రోగులకు మందులు పంపిణీ చేశారు. 80 మంది రోగులకు మందులు అందజేశారు. సర్పంచ్ రవి, ఉప సర్పంచ్ రవి, పంచాయతీ కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

నోట్‌బుక్కుల పంపిణీ



నిజామాబాద్‌నాగారం: లయన్స్‌క్లబ్ ఆఫ్ నిజామాబాద్ డైమండ్ ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని కుమార్‌గల్లి ప్రభుత్వ హైస్కూల్‌లోని విద్యార్థులకు ముఖ్యఅతిథి శివరాంప్రసాద్ చేతుల మీదుగా నోట్‌బుక్కులు, పెన్నులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, సెక్రటరీ శ్రీనివాస్, ట్రెజరర్ భూషణ్‌చారి, జోన్ చైర్మన్ హరిదీప్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

బైపాస్ బాగయ్యేదెప్పుడో?

- పడకల్– జక్రాన్‌పల్లి రోడ్డు దుస్థితి
- రోడ్డు మధ్యలో తెగిపోయిన కల్వర్టు
- రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు



పడకల్ నుంచి జక్రాన్‌పల్లికి వెళ్లే రోడ్డులో తెగిపోయిన కల్వర్టు

జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్ నుంచి జక్రాన్‌పల్లికి వెళ్లే బై పాస్ రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొట్టుకుపోయింది. రోడ్డంతా బురదమయంగా మారడంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పడకల్, కేశ్‌పల్లి గ్రామస్తులు ఈ రోడ్డు వెంటే జక్రాన్‌పల్లి మండల కేంద్రానికి వెళుతుంటారు. ఈ రెండు గ్రామాల ప్రజలకు జాతీయ రహదారి నుంచి కాకుండా బైపాస్ గుండా వెళితే వాహనదారులకు 3 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. ఈ రోడ్డులో నుంచే ఎక్కువ మంది ప్రయాణిస్తుంటారు. దూరం తక్కువ కావడంతో వివిధ పనుల కోసం వెళ్లే ప్రజలు బై పాస్ రోడ్డునే ఆశ్రయిస్తున్నారు. అయితే ఈ రోడ్డులోని మధ్యలో కల్వర్టు తెగిపోవడంతో ఇరు గ్రామాల ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వర్షపు నీరు నిలవడంతో ప్రయాణం నరకప్రాయంగా మారుతోంది. అంతేకాక ఈ రోడ్డు వెంట వెళ్లే ద్విచక్ర వాహనదారులు మేటలు వేసిన ఇసుకలో దిగబడిపోతున్నారు. ఈ రోడ్డు వెంట ప్రయాణించాలంటేనే వాహనదారులు జంకుతున్నారు. భారీ వర్షాలకు కల్వర్టు తెగిపడి మూడు నెలలు దాటినా కనీసం మరమ్మతులు చేసేవారే కరువయ్యారు. అవసరం లేని రోడ్లను తారుగా మారుస్తున్నారు కానీ ప్రజలకు ఎల్లవేళలా సౌకర్యంగా ఉండే రోడ్లను మాత్రం ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు.

దూరభారం అవుతోంది



మండలానికి వెళ్లడానికి దూరం తగ్గుతుందనే ఉద్దేశంతో ఈ బైపాస్ రోడ్డు వెంట ప్రయాణిస్తున్నాం. కానీ ఈ రోడ్డులో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కల్వర్టు తెగిపడిపోయింది. ఈ రోడ్డు వెంట ప్రయాణించాలంటేనే భయమేస్తోంది. కానీ తప్పడం లేదు. గతంలో ఆటోలు సైతం ఈ రోడ్డు వెంట వెళ్లేవి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. కల్వర్టును సరిచేసి కనీసం గుంతలలో గ్రావెల్ పోసి పూడ్చివేయాలి.

–అనంత్‌రాజ్, పడకల్

అధికారులు పట్టించుకోవడం లేదు



పడకల్ నుంచి జక్రాన్‌పల్లి మండలానికి వెళ్లడానికి ఇదే సరైన మార్గం. కానీ ఈ బైపాస్ రోడ్డును బాగు చేయాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు. మండలంలో ప్రజలకు ఎక్కువగా అవసరం లేని రోడ్లను బీటీగా మారుస్తున్నారు. కానీ నిత్యం ఎంతో మంది ప్రయాణించే ఈ రోడ్డును మాత్రం ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇకనైనా అధికారులు చొరవ తీసుకొని రోడ్డును బాగు చేయాలి.

–కోటేశ్వర్, పడకల్



ఇదేమి విచిత్రం

- వారం రోజులుగా రోడ్ల మీదే మున్సిపల్ ఉద్యోగుల ఫ్లెక్సీలు
- ఇతరులవి ఒక్క రోజుంటే తీసేస్తారు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని ప్రధాన చౌరస్తాలో మున్సిపల్ ఉద్యోగుల ఫ్లెక్సీలే దర్శనమిస్తున్నాయి. ప్రజాప్రతినిధులు, ఇతరుల ఫ్లెక్సీలు ఒక్క రోజుంటే మరుసటి రోజే మున్సిపల్ ఉద్యోగులు తీసేస్తారు. అలాంటిది వారం రోజులుగా ఫ్లెక్సీలు రోడ్ల మీదే ఉన్నా వాటిని తీయడం లేదు. వడ్డించేవాడు మనవాడైతే చాలు ఏ బంతిలో కూర్చున్న సరే అన్న విధంగా మున్సిపాలిటీ మాది ఎన్ని రోజులైనా ఫ్లెక్సీలు రోడ్డు మీదే పెట్టుకుంటామనే విధంగా దర్శనమిస్తున్నాయి. నగరంలోని ఎన్‌టీఆర్‌చౌరస్తా, కంఠేశ్వర్, బైపాస్‌చౌరస్తా, పూలాంగ్, తదితర ప్రాంతాల్లో జిల్లా మున్సిపల్ ఉద్యోగుల పేరిట ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

విద్యార్థినుల భవిష్యత్తే ప్రభుత్వ లక్ష్యం

- నగర మేయర్ దండు నీతూ కిరణ్



మైనార్టీ పాఠశాలను తనిఖీ చేస్తున్న మేయర్

నిజామాబాద్‌నాగారం: విద్యార్థినుల సంక్షేమం కోసం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని, వారి భవిష్యత్తే ప్రభుత్వ లక్ష్యమని నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూకిరణ్ తెలిపారు. సోమవారం నాగారం హసాద్‌బాబా నగర్‌లో ఉన్న మైనారిటీ రెసిడెన్షియల్ బాలిక పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ బాలికలకు విద్యను అందించటానికి ఏర్పాటు చేసిన అవకాశాన్ని విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా సౌకర్యాలు కల్పిస్తున్నారని, నాణ్యమైన భోజనంతో పాటు అన్ని సౌకర్యాలు వినియోగించుకుంటూ విద్యాభ్యాసం చేయాలని అన్నారు. అత్యున్నత ప్రమాణాలతో విద్యను అందించాలని టీచర్లకు సూచించారు.

పీఎంశ్రీ ఎంపిక కోసం పాఠశాలల సందర్శన



పాఠశాలలో రిజిస్టర్లను పరిశీలిస్తున్న అధికారులు

డిచ్‌పల్లి: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎంశ్రీ పథకంలో తుది ఎంపిక కోసం డిచ్‌పల్లి మండలంలోని నాలుగు ప్రభుత్వ పాఠశాలలను సోమవారం పరిశీలన బృందం సభ్యులు సందర్శించారు. సుద్దపల్లి గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, ధర్మారం(బి) గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, గొల్లపల్లి, సుద్దపల్లి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలను బృందం సభ్యులు సందర్శించి అన్ని అంశాలను పరిశీలించారు. కార్యక్రమంలో వెరిఫికేషన్ టీమ్ నోడల్ ఆఫీసర్ నరేందర్, సభ్యులు జనార్దన్, మహేశ్వర్‌లు పాల్గొన్నారు.

'స్కూల్ సినిమా' ద్వారా బోధన



నిజామాబాద్‌అర్బన్: విశ్వ వికాస్ పాఠశాలలో సోమవారం 'స్కూల్ సినిమా' అనే ఒక వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సుస్మిత మాట్లాడుతూ.. సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన కొద్దీ విద్యార్థులలో సంప్రదాయ పద్ధతిలో నేర్చుకొనే విధానం నుంచి డిజిటల్, ఆడియో, విజువల్గా నేర్చుకోవడానికి ఆకర్షితులవుతున్నారని అన్నారు. అందులోభాగంగానే వారిలో ఆసక్తి కనబరిచేందుకు అనేక సాంకేతిక వసతులతో కూడిన విద్యను తమ పాఠశాలలో అందిస్తున్నామని తెలిపారు. సినిమా అనేది సమాజాన్ని ఎంతో ప్రభావితం చేస్తుందని గ్రహించి 'స్కూల్ సినిమా' ద్వారా అనేక నైతిక విలువలు, మంచి ఉద్దేశాలు పెంపొందించాలని ఆశిస్తూ ఎల్ఎక్స్ఎల్ ఐడియాస్ అనే కంపెనీతో జతకట్టి దీనిని ప్రారంభించినట్లు తెలిపారు.

ఏసీడీ చార్జీలు వేయవద్దని వినతి



నిజామాబాద్‌నాగారం: జిల్లాలో విద్యుత్ వినియోగదారులకు ఏసీడీ(అడిషనల్ కన్స్యూమర్ డిపాజిట్) చార్జీలు వేయవద్దని కాంగ్రెస్ మైనార్టీ జిల్లా నాయకులు సయ్యద్ కై సర్ ఆధ్వర్యంలో సోమవారం విద్యుత్‌శాఖ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం ఎస్ఈ రవీందర్‌కు విన్నవించారు. నూతనంగా విద్యుత్ మీటర్ తీసుకునే వినియోగదారులకు ఏసీడీ చార్జీలు వేయాలన్నారు. ఏళ్ల క్రితం మీటర్లు తీసుకున్న వినియోగదారులపై భారం వేయవద్దని కోరారు. గతంలో కూడా డెవలప్‌మెంట్ చార్జీలు వేశారని, వినియోగదారులను మోసం చేయవద్దన్నారు. నాయకులు సర్దార్‌జీ, మంజూర్, తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల అదుపు



మోపాల్: గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే నేరాలు అరికట్టవచ్చునని ఎస్సై మహేష్ తెలిపారు. సోమవారం న్యాల్‌కల్‌లో పోలీసు కళాబృందం సభ్యులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రగ్స్‌కు బానిసలు కాకుండా యువత సన్మార్గంలో నడవాలని ఎస్సై సూచించారు. సంక్రాంతి సెలవుల్లో ఎవరైన ఇళ్లకు తాళాలు వేస్తే ముందస్తుగా సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగాప్రసాద్, ఏఎస్సైలు దయాల్‌సింగ్, రమేష్, ఉపసర్పంచ్ సతీష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బూత్ కమిటీ ఎన్నిక



సిరికొండ: హుస్సేన్‌నగర్ గ్రామంలో బీఆర్ఎస్ బూత్ కమిటీని సోమవారం ఎన్నుకున్నట్లు పార్టీ మండలాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్ తెలిపారు. ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆదేశాల మేరకు పార్టీని మరింత బలోపేతం చేయడానికి గ్రామాల్లో బూత్ కమిటీలను వేస్తున్నట్లు ఆయన తెలిపారు. జెడ్పీటీసీ మాన్‌సింగ్, ఎంపీటీసీ గోవర్ధన్, ఉపసర్పంచ్ దేవేందర్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు నర్సారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నల్లవెల్లిలో..

ఇందల్వాయి: నల్లవెల్లిలో బూత్ కమిటీల నియామకం సోమవారం చేపట్టారు. గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచ్ విజయ లక్ష్మారెడ్డి, వైసీపీ అంజయ్య, డీసీఎంఎస్ సంబారి మోహన్ పాల్గొన్నారు. అధికారమే లక్ష్యంగా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పనిచేయాలని ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు సూచించారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం మల్లారం గ్రామ భారత్ యూత్ ఆధ్వర్యంలో సావిత్రి పూలే జయంతి సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలు, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సోమవారం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ బహుమతుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. సావిత్రిబాయి మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్ది వారిలో అభ్యుదయ భావాలను పెంచేందుకు నిరంతరం కృషి చేశారని అన్నారు. సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలన్నారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు లక్ష్మణ్, వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, సర్పంచ్ నగేష్, తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురు విద్యార్థుల నామినేట్

నిజామాబాద్‌అర్బన్: కేంద్రీయ విద్యాలయానికి చెందిన ఐదుగురు విద్యార్థులను ఇన్‌స్పైర్ అవార్డుల కోసం నామినేట్ చేసినట్లు కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావ్ తెలిపారు. డిపార్టుమెంట్ ఆఫ్ సైన్సు అండ్ టెక్నాలజీ ఇండియా ఆధ్వర్యంలో వీరు ఎంపికైనట్లు తెలిపారు. పాఠశాలకు చెందిన 6వ తరగతి విద్యార్థులు శ్రీవర్ధన్, హనీష్ 8వ తరగతికి చెందిన సాత్విక్‌తో పాటు మరో ఇద్దరు నామినేటయ్యారు.


నూతన క్యాలెండర్ల ఆవిష్కరణ

రామకృష్ణ సేవా సమితి క్యాలెండర్..



నిజామాబాద్ సిటీ: రామకృష్ణ మఠం నూతన సంవత్సరం– 2023 క్యాలెండర్‌ను సోమవారం జిల్లా జడ్జి సునీత కుంచాల తన చాంబర్‌లో ఆవిష్కరించారు. జడ్జి మాట్లాడుతూ.. యువతకి రీడింగ్ రూమ్స్, రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో పాఠశాల ఏర్పాటు చేసేందుకు సమాయత్తం కావాలని, యువతకు వివేకానంద స్వామి స్ఫూర్తిని అందించాలన్నారు. రెండవ అదనపు సెషన్స్ జడ్జి పంచాక్షరీ, డీఎల్ఎస్ కార్యదర్శి పద్మావతి, సూపరింటెండెంట్ పురుషోత్తం గౌడ్, రామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు సాయిప్రసాద్, ఉపాధ్యక్షుడు రామేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

పెన్షనర్స్ అసోసియేషన్ డైరీ..



సుభాష్‌నగర్: తెలంగాణ ఆల్ పెన్షనర్స్–రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ నూతన సంవత్సరం డైరీని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెన్షనర్ల కోసం సంఘం చేస్తున్న సేవలను అభినందించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, చిత్రామిశ్రా, ట్రెజరీ డీడీ కోటేశ్వర్‌రావు, సంఘం జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

తేజస్ డిఫెన్స్ అకాడమీ..



నిజామాబాద్‌నాగారం: తేజస్ డిఫెన్స్ అకాడమీ నూతన సంవత్సర డైరీని జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు ఏటీఎస్ శ్రీనివాస్, కేసీఆర్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు రమణారావు, తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్..



డిచ్‌పల్లి: అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) నిజామాబాద్ రూరల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సరం –2023 క్యాలెండర్‌ను డిచ్‌పల్లి ఎస్సై గణేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యలపై నిరంతరం శాంతియుతంగా పోరాటాలు చేయాలని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించేలా కృషి చేయాలని సూచించారు.

బీజేపీ నేతల వ్యాఖ్యలు అర్థరహితం



సిరికొండ: ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌పై బీజేపీ నాయకుడు దినేష్ చేస్తున్న వ్యాఖ్యలు అర్థరహితమని చీమన్‌పల్లి గ్రామ రైతు బంధు సమితి కన్వీనర్ క్యాతం శివారెడ్డి అన్నారు. చీమన్‌పల్లి గ్రామంలో సోమవారం ఆయన మాట్లాడుతూ.. బీజేపీ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. అనవసర ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. రాజు, జితేందర్ సింగ్ ఉన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	56,400	వెండి (కిలో)	69,000
22 క్యారెట్స్	51,985		- నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	10	క్యాప్సికం	30	50
బెండకాయ	50	70	గాజరు	25	30
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	40	60
దొండకాయ	30	50	దోసకాయ	15	30
బీర్నిసుకాయ	25	40	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	20	40	గోబిగడ్డ	10	20
వంకాయ	15	30	గోబిపువ్వు	15	30
పాలకూర	20	40	బీట్‌రూట్	20	40
మెంతికూర	30	50	గోరుచిక్కుడు	35	50
కొత్తిమీర	20	40	చిక్కుడుకాయ	30	50
పుదీనా	40	60			- ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు	డ్రెస్సడ్	220
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)

స్క్రీన్–1–ధమాకా (తెలుగు)–10.50, 01.35, 4.35, 7.25, 10.15

స్క్రీన్–2–అవతార–(తెలుగు)3డీ–12.30,10.20; 18 పేజీలు–తెలుగు –4.10; ఒక్కడు –తెలుగు –7.00

స్క్రీన్–3– ఒక్కడు –9.50,1.00,4.10; అవతార–(తెలుగు)–3డీ–7.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్–1–వెడ్(మరాఠీ)– 11.40, 6.50,10.00 – అవతార్(3డీ)తెలుగు–2.50

స్క్రీన్–2–అవతార్(3డీ)–(తెలుగు)–11.00 6.10,10.10 –వెడ్(మరాఠీ విత్ ఇంగ్లీష్)–3.00

స్క్రీన్–3–18పేజీలు–(తెలుగు)–10.40,1.40 7.40 – ధమాకా–(తెలుగు)–4.40,10.40

స్క్రీన్–4– ఒక్కడు–(తెలుగు)–12.20,6.40 10.20 –ప్రత్యర్థి –(తెలుగు) –4.00

దేవి	ధమాకా
నటరాజ్	కింగ్‌డమ్ ఆఫ్ ది డైనోసోర్స్
లలితామహల్	ఒక్కడు
శ్రీదేవి	ఎఫ్ఎం–2 డబుల్‌మస్తీ
విజయ్	అవతార్2(3డీ)–(తెలుగు)

బీఆర్ఎస్‌లో చేరిన ఎంపీటీసీ భర్త



డిచ్‌పల్లి: మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లి గ్రామానికి చెందిన ఎంపీటీసీ లొక్కిడి కొత్తూరు మానస భర్త సాయి బీజేపీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. సోమవారం ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ హైదరాబాద్‌లోని నివాసంలో సాయితో పాటు పలువురు చేరారు. వారికి గులాబీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. బీజేపీ నాయకుల నియంతృత్వ పోకడలు నచ్చక, బీఆర్ఎస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఆకర్షితులై పలువురు స్వచ్ఛందంగా తమ పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు.

ఫంక్షన్‌హాళ్లు ఫ్యామిలీ ఫంక్షన్‌లకే ఇవ్వాలి

ఖలీల్‌వాడి: ఫంక్షన్‌హాళ్లు ఫ్యామిలీ ఫంక్షన్‌కే ఇవ్వాలని, ఇతర ఫంక్షన్‌లకు ఇవ్వకూడదని ఏసీపీ వెంకటేశ్వర్ అన్నారు. నగరంలోని సౌత్ రూరల్ కార్యాలయంలో ఫంక్షన్ హాల్ యాజమానులకు ఏసీపీ వెంకటేశ్వర్ అవగాహన కల్పించారు. ఫంక్షన్‌హాల్, గెస్ట్‌హౌజ్‌లు, మేనేజ్ మెంట్ హోటల్ ఇతర కార్యక్రమాలు ఇవ్వవద్దన్నారు. ఇటీవల ఇతర ఫంక్షన్‌లతో గొడవలకు కారణం అవుతున్నాయని, ఫ్యామిలీ ఫంక్షన్‌కు మాత్రమే ఇవ్వాలని సూచించారు. సీఐ జగడం నరేష్, ఎస్సై సాయికుమార్ గౌడ్ ఉన్నారు.

రెంజర్ల రాజేష్‌పై చర్యలు తీసుకోవాలని వినతి

ఖలీల్‌వాడి: హిందూ దేవతలను దూషిస్తూ చదువుల తల్లి సరస్వతి దేవిని కించపరుస్తూ, మత విద్వేషాలను రెచ్చగొట్టేలా మాట్లాడిన రెంజర్ల రాజేష్‌పైన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ జిల్లా ఎస్సీ మోర్చా శాఖ ఆధ్వర్యంలో ఏసీపీ వెంకటేశ్వర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు శివ ప్రసాద్, ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుమార స్వామి, సందీప్ కుమార్, మేరపాటి ప్రతాప్, జిల్లా కార్యదర్శి రాహుల్, తదితరులు పాల్గొన్నారు.